# Special Briefing for envoys of G20 and invitee countries and International Organisations on India's upcoming G20 Presidency

November 26, 2022

---

# జీ20కి భారత్ యొక్క రాబోయే అధ్యక్ష బాధ్యతలపై జీ20 దౌత్యవేత్తలు, ఆహ్వానిత దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థలకు ప్రత్యేక బ్రీఫింగ్

నవంబర్ 26, 2022

1. భారత్ 2022 డిసెంబర్ 1న జీ20 అధ్యక్ష బాధ్యతలు తీసుకోనున్న నేపథ్యంలో జీ20 సభ్య దేశాల మిషన్స్ రెసిడెంట్ హెడ్స్, అతిథులుగా ఆహ్వానిత దేశాలు మరియు అంతర్జాతీయ సంస్థల కోసం 2022 నవంబర్ 26న అండమాన్ నికోబార్ దీవుల్లోని స్వరాజ్ ద్వీప్‌లో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. 40కి పైగా మిషన్‌లు మరియు అంతర్జాతీయ సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. భారత్ అధ్యక్షత వహించే కాలంలో జరిగే వివిధ జీ20 సమాలోచనలకు సంబంధించి ముఖ్యమైన, నిర్వహణపరమైన మరియు రవాణాపరమైన అంశాల గురించి జీ20 షెర్పా శ్రీ అమితాబ్ కాంత్ మరియు చీఫ్ జీ20 సమన్వయకర్త శ్రీ హర్షవర్ధన్ శ్రింగ్లా వారికి సవివరంగా తెలియజేశారు.

2. "వసుధైవ కుటుంబకం" లేదా "ఒకే భూమి ఒకే కుటుంబం ఒకటే భవిష్యత్తు"భావనకు లోబడి జీ20కి భారత్ అధ్యక్షత వహించడంపై ప్రధాని శ్రీ నరేంద్ర మోదీకి గల దార్శనికత గురించి మిషన్ల అధిపతులు/ప్రతినిధులకు వివరించబడింది. జీ20కి భారత్ అధ్యక్షత "సమ్మిళితంగా, ఆకాంక్షపూరితంగా, నిర్ణయాత్మకంగా మరియు కార్యాచరణ ఆధారితమైనది"గా ఉంటుందని జీ20 బాలి సదస్సులో ప్రధాని చేసిన ప్రకటనను జీ20 షెర్పా ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రపంచం ప్రస్తుతం పలు సవాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బ్రీఫింగ్ సందర్భంగా మన ప్రాధాన్యతల గురించి నిర్వహించిన చర్చల్లో ఉమ్మడి ప్రాధాన్యతాంశాలు కూడా ప్రస్తావించబడ్డాయి. అవేమిటంటే (i) పబ్లిక్ డిజిటల్ ఉత్పత్తులు మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలు; (ii) వాతావరణపరమైన చర్యలు, క్లైమేట్ ఫైనాన్స్ మరియు సాంకేతిక భాగస్వామ్యాలు; (iii) స్వచ్ఛమైన, సుస్థిరమైన, సముచితమైన, అందుబాటు స్థాయిలో ఉండే మరియు

సమ్మిళితమైన ఇంధనాలకు మళ్లడం; (iv) సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా వేగవంతమైన పురోగతి సాధించడం; (v) మహిళలు సారథ్యం వహించే అభివృద్ధి; మరియు (vi) బహుళపక్ష సంస్కరణలు.

3. భారతదేశవ్యాప్తంగా జీ20 సమావేశాల కోసం విస్తృత ఏర్పాట్ల గురించి, ప్రతినిధులు పాల్గొనేందుకు సదుపాయాల గురించి మిషన్‌లకు జీ20 చీఫ్ కోఆర్డినేటర్ వివరించారు. అదే రోజు భారత రాజ్యాంగ దినోత్సవం కావడం మరియు ముంబై ఉగ్ర దాడులు జరిగి 14 ఏళ్లు పూర్తి కానుండటం గురించి ఆయన ప్రస్తావించారు. అలాగే అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టుగా ఎదుర్కొనాల్సిన అవసరం గురించి వివరించారు.

4. ప్రస్తుతం కొనసాగుతున్న ఫైనాన్స్ ట్రాక్ చర్చల గురించి మరియు మన విధానం గురించి ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రతినిధి స్థూలంగా వివరించారు.

5. ప్రయాణాలు, వీసాలు, ప్రోటోకాల్, భద్రత మరియు ఆహ్వానితులు పాల్గొనడం తదితర అంశాలపై మిషన్‌లు వ్యక్తం చేసిన పలు సందేహాలకు బ్రీఫింగ్ ఆఖర్లో ఓఎస్‌డీ (ఆపరేషన్స్) శ్రీ ముక్తేష్ పరదేశీ మరియు ఏఎస్ (జీ20) శ్రీ అభయ్ ఠాకూర్ సమాధానాలు ఇచ్చారు.

6. అండమాన్, నికోబార్ దీవుల చరిత్ర, సంస్కృతి, పర్యావరణం మరియు అభివృద్ధి గురించి మిషన్‌ల అధిపతులకు చీఫ్ సెక్రటరీ శ్రీ కేశవ్ చంద్ర వివరించారు. సమావేశాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర పాలిత ప్రాంతం చేసిన విస్తృత ఏర్పాట్లను ఈ సందర్భంగా ప్రతినిధులు ప్రశంసించారు.

7. బ్రీఫింగ్‌తో పాటు ప్రతినిధులు యోగా సెషన్‌లో కూడా పాల్గొన్నారు. ఆ తర్వాత మన భూమండల సానుకూల విధానాలు, సుస్థిర జీవనవిధానాలు మరియు ఒకే భూగ్రహం విధానాన్ని ప్రతిబింబించేలా బీచ్ పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.

8. అండమాన్ సముద్ర పొరుగు దేశం నుండి జీ20 అధ్యక్షత భారతదేశం చేతికి వచ్చిన వేళ అండమాన్ నికోబార్ దీవుల్లోని అందమైన మరియు చారిత్రకమైన స్వరాజ్ ద్వీప్‌లో నిర్వహించిన దౌత్యపరమైన బ్రీఫింగ్‌కు హాజరైన వివిధ మిషన్‌ల అధిపతులు/ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించారు.

న్యూఢిల్లీ

నవంబర్ 26, 2022

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.